మే 21, 2003

## అంతర్జాతీయ క్రెడిట్ కార్డుల విషయంలో స్థానిక పౌరులకు మరిన్ని సౌకర్యాలు

సరళీకృత విధానాల్లో భాగంగా భారతదేశంలో గల అధీకృత డీలరు వద్ద గాని, విదేశీ బ్యాంకు వద్ద గానీ, ఫారిన్ కరెన్సీలో ఖాతా కలిగిన దేశీయ పౌరులందరూ అంతర్జాతీయ క్రెడిట్ కార్డులను ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు/బ్యాంకుల నుండి స్వేచ్ఛగా పొందవచ్చును. ఈ సందర్భంలో కార్డుపై చేసిన ఖర్చులను తమ ఫారిన్ కరెన్సీ ఖాతా నుండి గాని, స్వదేశం నుండి వచ్చే చెల్లింపుల ద్వారా గాని, లేదా తనకున్న సేవింగ్స్/కరెంటు ఖాతా గల బ్యాంకరు ద్వారా గాని చెల్లించవచ్చును. ఇలాంటి లావాదేవీల్లో చెల్లింపులు, మూడవ వ్యక్తికి కాకుండా నేరుగా కార్డు జారీ చేసిన బ్యాంకు/సంస్థకు నేరుగా జరుపాల్సి ఉంటుంది.

కార్డులపై ఉన్న గరిష్ఠ పరపతి పరిమితి ఆయా కార్డు జారీ చేసిన బ్యాంకు/సంస్థలే నిర్ణయిస్తాయి. ఈ కార్డులపై కార్డు వినియోగదారుడు చేసే చెల్లింపులపై ఎటువంటి ద్రవ్య పరిమితిని నిర్ణయించలేదని బ్యాంకు పేర్కొంది.

లాటరీ టిక్కెట్ల నిషేధిత పత్రికల కొనుగోళ్ళు, కాల్ బ్యాక్ సర్వీసులకు, స్వీప్‌స్టేక్‌లలో పాల్గొనడం వంటి విషయాలపై ఈ కార్డులపై ఉన్న నిబంధనలు కొనసాగుతాయని బ్యాంకు స్పష్టం

చేసింది.

**అల్పనా కిల్లావాలా**
చీఫ్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటనః 2002 - 2003/1181